






**ఊ! ఆ! ఔచ్! అంటూ మూలగడం ఇక మరిచిపోండి!**

బెణుకులు, కండరాల పట్లు, కీళ్ల పట్ల లాగానే, మామూలు వంటి నొప్పులు, నడుము నొప్పులకు కూడా ఉపచారం జంగక తప్పదు.

అందుకే అయొడెక్స్ అందుబాటులో ఉంచుకోవడం మంచిది.

అయొడెక్స్ నొప్పి తగ్గించడం మాత్రమే కాక, గాయపడిన శరీరధాతువును నయం చేస్తుంది కూడా.

రోజుకు రెండు సార్లు అయొడెక్స్ వాడితే రెండింతలు గుణమిస్తుంది.

FREE SANJIVINI 5g with Iodex STRONG BALM

కనుక 'ఊ! ఆ! ఔచ్!' అంటూ మూలగడం మరిచిపోవాలంటే అయొడెక్స్ తెచ్చుకోండి. హాయిగా పని చేసుకోండి.




అయొడెక్స్ రాసుకోండి హాయిగా పని చేసుకోండి!

అయొడెక్స్®

SKOF ఎస్‌కేఎఫ్ ఉత్పాదన.

HTA 8815

ఈ అవకాశము 31 అక్టోబరు 88 వరకు మాత్రమే



# తేలుకుట్టిన దొంగ

రోజూ గమనిస్తున్నాడు తను. వాళ్లను అదుపులో పెట్టగలిగే వారెవ్వరూ లేరా అన్పించింది. ఇటువంటి వాళ్ళపై చర్య తీసుకుంటే కాని దేశం బాగుపడదు అని, కసిగా అనుకున్నాడు. వీళ్ళ రోగం కుదర్చాలంటే ఒకటే ఉపాయం అనకుని ఆవేశంగా కాయితం, కలం తీశాడు. అయ్యా, మీరు ఆఫీసు వ్యవహారముల కోసం ఇచ్చిన వాహనం సుందర్రావుగారి 'స్టేటస్' పెంచిందేమోకాని బాధ్యతలను పెంచలేదు. ఆయన గారి ప్రభుత్వ వాహనం మా ఊళ్ళో ఎక్కడ చూసినా దర్శనమిస్తోంది. షాపుల దగ్గర, సినిమా హాళ్లోనూ, పార్కుల ప్రక్కన, పిల్లల స్కూళ్ళ దగ్గరా, అంతేకాదు అది ఈ మధ్య సకుటుంబ వాహనంగా మారి ఏ ఊరు కావాలంటే ఆ ఊరు వెళ్ళొస్తోంది. అన్ని పుణ్య క్షేత్రాలు దర్శించి వస్తోంది. ఈవిధంగా ప్రభుత్వ వాహనం ఇన్ని విధాలుగా తిరగటాన్ని చూసి మా ఊళ్ళో వాళ్ళందరూ నానా రకాలుగా భావిస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును ఇంత విచ్చల విడిగా, ఇంత ధైర్యంగా తగలబెడుతున్న మీ స్టాఫ్ పై చర్య తీసుకోగలరని, ప్రభుత్వానికి మచ్చ తీసుకురారని, రాయకూడ దనుకుంటూనే మీ వరకు తీసుకొస్తున్నాను'' అంటూ సుందర్రావుపై ఆఫీసర్‌కు లెటర్ వ్రాసేసి అడుగున ఒక పౌరుడు అని వ్రాసి పోస్టు చేసేసారు మాధవ రావు.

సుందర్రావు పై ఆఫీసర్ గోవర్ధనరావు ఆ ఉత్తరం అంతా బాగా పరిశీలించాడు. అతని ముఖం ఎంతో అవమానంగా మారింది. మూడు నెలల క్రితం సుందర్రావుకు వాహనం ఇవ్వబడిన విషయం గుర్తు కొచ్చింది. అతను ఒక అరగంట సేపు మిగిలిన కాయితాలన్ని ఏవీ చూడకుండా ప్రక్కన పెట్టేశాడు. పేరు వ్రాయని ఆ పౌరుడి ఉత్తరాన్ని పదే పదే చదివాడు. ఆ తర్వాత దాన్ని ఉండలా చుట్టి డస్ట్ బిన్‌లో పడేశాడు.

అవును అంతకన్నా అతనేం చేయగలడు? అతనికీ ప్రభుత్వ వాహనం ఉంది. దానిమీద లెక్కలేనన్ని సార్లు స్వపరి బంధు సమూహంతో ఆంధ్రప్రదేశంతా తిరిగాడు. అంతేకాదు. తన డ్రైవర్ కుటుంబం కూడా అన్ని ఊళ్ళూ తిరగటానికి అవకాశం ఇచ్చాడు. ఇప్పుడు సుందర్రావును కాదనటానికి నైతికంగా అర్హతను కోల్పోయాడు. సుందర్రావు వాహనం మామూలుగానే సినిమాహాళ్ళ దగ్గరా, బట్టల షాపు వద్దా, పుణ్యక్షేత్రాల వద్దా అడ్డు లేకుండా తిరుగుతూనే ఉంది.

—జీడిగుంట నరసింహమూర్తి

### సాధించడం

కుమారి: నేను జీవితంలో ఏదో సాధించి గాని పెళ్ళి చేసుకోను!''

తల్లి: ఓసి పిచ్చిదాన

పెళ్ళి చేసుకుని మరునాటి నుంచే ఓ కిరసనాయిల్ డబ్బా చూపించి భర్త ద్వారా అన్నీ సాధించవచ్చు!''

—ఇ.వి.రమణ

